

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 3-7-2025 పేజీలు : 12



రేవంత్ రెడ్డి గారిని కలిసిన సీపీఎం నేతలు. సీఎంను కలిసిన సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నవ తెలంగాణ దినపత్రిక ఎడిటర్ రమేష్, సీజీఎం ప్రభాకర్.

ఆగస్టు 1 న జరిగే నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన నేతలు.

## పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి

# ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి

- 9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి...
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి...
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రగతిపై నివేదిక సమర్పించాలి..
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి...

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని... ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



9 లో...

## బాలల రక్షణలో భాగస్వాముల పాత్రపై అవగాహన వర్క్‌షాప్

- తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బాలల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారుల పాత్రపై చర్చ




3 లో...

## ఘనంగా గోడం రామారావు 93వ జయంతి వేడుకలు

- ఇచ్చోడలో ఘనంగా నిర్వహించిన జయంతి ఉత్సవం
- ఎంపీ గోడం నాగేశ్ అభిమానుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నివాళులు

10 లో...

### ఇంట్లో ఉరేసుకుని వివాహిత

## ఆత్మహత్య

అలంపూర్ జులై 02(విజన్ ఆంధ్ర) అయిజ మున్సిపాలిటీలోని రాయచూరు చౌరస్తాలో ఉంటున్న భువనేశ్వరి (25) వివాహిత మంగళవారం రాత్రి భర్త వెంకటేశ్ బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇంటికి రాగ తలుపు లోపల గడియ పెట్టి ఉండడంతో పగలగొట్టారు. ఫ్యాన్కు వేలాడుతూ అపస్మారక స్థితిలో ఆమె కనిపించింది. గద్వాల ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

10 లో...

## కారేపల్లి కళాశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

- కళాశాల భవన మరమ్మతుల పనుల పరిశీలన
- ఇంటర్ బోర్డు మంజూరు నిధుల ప్రణాళిక రూపొందించాలని ఆదేశం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

2 లో...



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

7 లో...

## కంప చెట్ల తొలగింపు

తెలకపల్లి, జులై2( విజన్ ఆంధ్ర ) మండలం లోని లక్నారం గ్రామ కాలనీలలో విద్యుత్ తీగలకు ఆటంకంగా మారిన కంప చెట్లను మంగళవారం తొలగించారు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అవంచ సల్వాచారి సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఏఈ శంతన్ తేజ వెంటనే జెసిబి యంత్రాన్నిపంపించి కంపచెట్లను తొలగించారు స్పందించిన ఏఈ కి సాల్వా చారి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు





# బద్ది పోచమ్మ మరియు రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించినా వేములవాడ అంబేద్కర్ నగర్ వాసులు



వేములవాడ జూలై 01 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో బద్ది పోచమ్మ అమ్మవారికి, రేణుక ఎల్లమ్మకు అంబేద్కర్ సంఘం తరపున బోనాలు తీయడం జరిగినది. మహిళలు నెత్తిన బోనాలు తో డబ్బు చప్పట్లు మధ్యలో ఊరేగింపుగా పోయి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. అమ్మ అందరు చల్లగా ఉండాలి అని వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జరిమానాతో జైలు శిక్ష




జనగామ జులై 02 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా కేంద్రం ధర్మకంచకు చెందిన జలగం నరసింహారావు తండ్రి యాది ఎల్లయ్య అనే వ్యక్తికి మద్యం సేవించి వాహనం నడపడంతో జనగాం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట రామ నరసయ్య 2000 రూపాయల జరిమానా తో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది జరిమానా తగిన సమయంలో చెల్లించనందున మరో నాలుగు రోజులు మొత్తం ఆరు రోజుల జైలు శిక్ష విధించడం జరిగినది జనగామ ప్రజలు తాగి వాహనాలు రోడ్లపై నడప రాదని నడిపినచో చట్ట ప్రకారం కఠిన శిక్షలు మెజిస్ట్రేట్ ముందు విధించడం జరుగుతుందని చట్ట ప్రకారం శిక్ష అనుభవిస్తారని జనగామ పోలీస్ తెలపడం జరిగింది.

# కారేపల్లి కళాశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**-కళాశాల భవన మరమ్మతుల పనుల పరిశీలన**

**-ఇంటర్ బోర్డు మంజూరు నిధుల ప్రణాళిక రూపొందించాలని ఆదేశం**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

కారేపల్లి,జూలై 02(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ సందర్శించారు.స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,సింగరేణి సంస్థ నుండి మంజూరు చేపించిన రూ.30 లక్షలతో చేపడుతున్న కళాశాల భవన మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు చేసిన రూ. 20.50 లక్షలతో చేపట్టబోయే పనులకు ప్రణాళికలను రూపొందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అధ్యాపకుల బోధన తీరుపై విద్యార్థులను ఆరా తీశారు.ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డీఐఈఓ రవిబాబు, ఎంపీడీఓ జి.సురేందర్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయ కుమారి ఉన్నారు.



# ఈ నెల 4 న అన్నదానం





బాల్కొండ విజన్ ఆంధ్ర జులై 02:- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో 523 సంవత్సరాలనుండి నుండీ కొలువై ఉన్న శ్రీ నిమిషంభ దేవి ఆలయంలో ఈనెల 4 శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ఖర్వాన్ కు చెందిన ధనాలకోట వెంకటే శ్వరరావు, కుమారుడు వెంకట రమణ మూర్తి అమెరికా వెళ్లిన సందర్భంగ ధనాలకోట వెంకటే శ్వరరావు,వారి సతీమణి డి.పుష్పలత, కుమారుడు వెంకట రమణ మూర్తి,కూతురు మంజు భార్గవి,అన్నదానం చేస్తున్నారని ఆలయ సేవకులు నర్సింగ్ రావు తెలిపారు.అలాగే ఆగస్ట్ నెల నుండీ అన్నదానానికి ఖాళీలు ఉన్నాయని అన్నదానం చేసే వారు వెంటనే టోకెన్ నుంబర్ తీసుకొని పేర్లు మీ కుటుంబం గ్రూప్ ఫోటో సెల్ నం 9666759297 కు పంపాలని కోరారు.

ఆలయంలో అభివృద్ధి పనులు

అమ్మ వారి అకౌంట్ లొ డబ్బులు లేకున్నా "ఇంతింతై వటుడింతై అన్నట్లు 2003 నుండి 2025 వరకు ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులను భక్తులచే చేయించు కుంటుంది.ఈ ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం అన్న దానం కొనసాగుతు ఉండటం విశేషం.

ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో శ్రీ నిమిషాంభ ఆలయం దేశంలోనే నాలుగో ఆలయంగా ప్రసిద్ధి, ఇంతవరకు ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర దక్షిణ ద్వారం లేనందున భక్తుల కోరిక మేరకు వచ్చే వైకుంఠ ఏకాదశి నాటికి ఉత్తర , దక్షిణ సింహ ద్వారంనిర్మాణం చెయ్యాలని విజ్ఞప్తి చేసినందున శ్రీ నిమి షాంభ ఆలయానికి ఉత్తర దక్షిణ ద్వారంఈ నెల 4 న అన్నదానం నిర్మాణానికి శ్రీ నిమిషాంభ దేవి భక్తుల నిధులను " Sri Nimisha mbha Devi Temple Development Society Account No 073710011109628, IFSC Code No. UBI N0 807371 Branch BALKONDA,Dist Nizamabad (Telangana%)పేరున నిధులు నేరుగా బ్యాంక్ ఖాతాలో జామచేసి స్క్రీన్ షాట్ తోసహా దాతల కుటుంభంలోని పేర్లు గోత్రం వివారాలు పెడితే ఆలయంలో శాశ్వత%శీ%గా ఉత్తర దక్షిణ సింహ ద్వారాల మీద శీల ఫలకంలో పేర్లను లిఖించ బడుతుందని ఆలయ సేవకులు బ్రాహ్మ రౌతు గంగాధర్,నర్సింగ్ రావు, సత్యనారాయణ, బి. నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఆనాటి కట్టడాలు చరిత్రకు ఆదారాలు - డాక్టర్ బాల్ రెడ్డి



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జులై 02:- పూర్వం అల్లకొండ లో నిర్మించిన ఇంజనీరింగ్ విధానం గొప్పదని ఆర్మూర్ లోని ఆశా ఆసుపత్రి

ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బాల్ రెడ్డి అన్నారు.మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా బాల్కొండ కు చెందిన బి.ఆర్. నర్సింగ్ రావు " అల్ల కొండ ఊరు ఉద్భవం – ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " అనే చరిత్ర పుస్తకాన్ని స్వీకరిస్తూ అన్నారు. దేశంలోని పురాతనమైన కట్టడాలు పాత చట్టం ప్రకారంగా పురాతన కట్టడాలు మరమత్తులు చేయ కుండా వదిలి వేస్తే పూర్వ కట్టడాలు ఆనవాళ్లు లేకుండా పోయే ప్రమాదం ఉందనీ పూర్వ రాజుల కాలంలో నిర్మిత మైన కట్టడాలు శిథిలావస్థలో ఉన్నాయని పూర్వ చరిత్ర గల కట్టడాల రక్షణ మరియు పు:న నిర్మాణాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అల్లకొండ పూర్వ కట్టడాలు బావి తరాలకు గుర్తుండి పోయే విధంగా పూర్వ చరిత్రను వెలుగు లోకి తెచ్చిన పుస్తక రచయిత నర్సింగ్ రావు ను రిజిస్ట్రార్ అభినందించారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత మాట్లాడుతూ " అల్లకొండ పురీ రమ్యా నగ్రె: నవభి రావ్వుతా %×% తత్రైషా తు మహా యోధ: అల్లెయ్య, కొండయ్యా శిలా రుపహ: ప్రతిష్టితా %××% నేటి బాల్కొండ 1059 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ అల్లయ్య, కొండయ్య మల్లా యోధులచే ఏర్పాటు అయిందని తొమ్మిది కొండల చేత చుట్ట బడి యున్న అందమైన అల్ల కొండ (బాల్కొండ) అనే గ్రామంలో మహా యోధులైన అల్లయ్య, కొండయ్య శిలా విగ్రహాలు ప్రతిష్టించ బడ్డాయి. పూర్వం ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన అల్లకొండ నగరం దేశంలోనే 2 వ రాజధాని అని ఇదే విషయాన్ని 1780- 1836 కాలంలో మద్రాసు సుప్రీంకోర్టు ప్లీడరు ఏనుగుల వీరస్వామి కాశీయాత్ర లో పర్యటన చేస్తూ హైదరాబాద్ పట్టణం నుండి బిక్కనోలు, రతాల రామారెడ్డి,నుండి డిచ్పల్లి, ఆరమూరు నుండి అల్లకొండ వరకు పాదయాత్ర గా 1830 లో జూన్ 26 నుండి 29 వరకు విడిది చేసినట్లు ఆయన వ్రాసిన డైరి ద్వారా తెలిసిందని అన్నారు.

అల్లకొండ ఖిల్లాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరమ్మతులు చేసి బాల్కొండ ఖిల్లని పర్యాటక కేంద్రంగా గుర్తించాలని అయన కోరారు.

# ప్రైవేటు స్కూల్ వద్దు.. ప్రభుత్వ స్కూలు ముద్దు..

## ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

రేగొండ: జూలై 2 (విజన్ ఆంధ్ర). భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో యువకులు, వివిధ పార్టీ నాయకులు,గ్రామస్తులు బుధవారం ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు.ప్రైవేట్ స్కూల్స్ వద్దు. ప్రభుత్వ బడే ముద్దు అంటూ పలు స్లోగాన్ లతో స్కూల్ బస్సులను ఆపి నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా గ్రామ ప్రభుత్వ పాఠశాల లోకే పంపి విద్యను అభ్యసించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు.వేలకు వేలు ఫీజులు చెల్లించి జేబులు గుల్ల చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలలో అన్ని ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ ఊకంటి నిర్మల,ప్రైమరీ స్కూల్ చైర్మన్ మచ్చిక వసంత,నాయకులు నిమ్మల విజేందర్, రౌంటాల వెంకటస్వామి,జున్నుపాల కుమారస్వామి,అకుతోట తిరుపతి, దేశ్మీ కిరణ్,మచ్చిక శివ శంకర్,గ్రామస్తులు కోడారి సురేష్,ఈర సతీష్,సుంకరి వినయ్,భాషబోయిన ఓదాకర్,లాంచాని శివ,సుంకరి శ్రీధర్,కుక్కల రమేష్, గంగదారి తిరుపతి, తదితరులు ఉన్నారు.



# అప్స స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం- ప్రధానోపాధ్యాయురాలు మాధవి



సికింద్రాబాద్ జూలై 2(( విజన్ ఆంధ్ర) హైదరాబాద్ కవడీ గూడ డివిజన్ పరిధిలో దోమలగూడ భారత స్కౌట్ అండ్ గైడ్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ అప్సాలాంటి స్వచ్ఛంద సంస్థలు వివిధ దాతల ద్వారా విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు విద్యార్థులు అందరూ చిన్నతనం నుండే సేవ గుణమును నైతిక విలువలను పెంపొందించు కోవాలి అన్నారు అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని ప్రతి ఒక్కరు కమ్యూనికేషన్ కిల్స్, ఫిట్నెస్ పెంచుకోవాలని క్రీడలలో రాణించాలని అప్స స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమలక్ష్యాలను సాధించాలంటే చదువుపై కృషి ఎంతైనా అవసరం ఉందని ప్రతి ఒక్కరు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని చిన్నతనం నుండే సేవా గుణం అలవరుచుకో వాలని గురువులను తల్లిదండ్రులను గౌరవించి ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు స్టూడెంట్ లైఫ్ ఈజ్ గోల్డెన్ లైఫ్ నేటి బాలలే రేపటి రేపటి పౌరులు అనుకున్న లక్ష్య లక్ష్యాలను ఇప్పటినుండి సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అప్స స్వచ్ఛంద సంస్థ సహాయ కోఆర్డినేటర్ ముస్తాల లావణ్య పాఠశాల ఉపాధ్యాయులు సీనియర్ జర్నలిస్టు, ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కారేపల్లి తహసీల్దార్ బదిలీ



కారేపల్లి,జూలై 02(విజన్ ఆంధ్ర) : కారేపల్లి తహసిల్దార్ ఎస్.సంపత్ కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న కూసుమంచి నుండి, కారేపల్లి బదిలీపై వచ్చిన ఆయన 16 నెలలపాటు కారేపల్లి లో తహసిల్దార్ గా విధులు నిర్వహించారు. గతంలో ఎన్నికల బదిలీలు జరగగా, రెవెన్యూ అధికారులు తమను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. అందులో భాగంగానే తహసిల్దార్ సంపత్ కుమార్ ను ఆయన సొంత జిల్లా మహబూబాబాద్ కు బదిలీ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం డిప్యూటీ తహసిల్దార్ కృష్ణయ్య ఇన్చార్జి తహసిల్దారుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

# బాలల రక్షణలో భాగస్వాముల పాత్రపై అవగాహన వర్క్‌షాప్

## తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బాలల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారులు పాత్రపై చర్చ

కడప, జూలై 2 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా, బాలల రక్షణలో కీలకంగా వ్యవహరించే అధికారులైన తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు , బాల సంక్షేమ పోలీస్ అధికారులు, మండల విద్యా అధికారులు పాత్రపై విశేష అవగాహన వర్క్‌షాప్ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌ను జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి డి.శ్రీలక్ష్మి ప్రారంభించి, బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమని పేర్కొన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని, JJ చట్టం – 2015, POCSO చట్టం – 2012, బాలల వివాహ నిషేధ చట్టం వంటి చట్టాల అమలులో పై అధికారుల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని అన్నారు.

వర్క్‌షాప్‌లో ముఖ్యాంశాలు:

పిల్లలకు మానవీయ దృక్పథంతో సేవలు అందించాలని,బాలల వివాహాల నిరోధంలో తహసీల్దార్ల సహకారం తప్పనిసరి అని అలాగే సంక్షేమ పథకాల అమలులో %పీడీఓల% పాత్ర కీలకమన్నారు బాలలపై నేరాల విచారణలో %జపోలీసు% బాధ్యతలు తీసుకోవాలని సూచించారు స్కూళ్లలో బాలల రక్షణపై %ఎంఈఓల% పాత్ర, అవగాహన కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు తదనంతరం వర్క్ షాప్ నందు పాల్గొన్న అధికారులు అందరికీ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిని డి .శ్రీలక్ష్మి సర్టిఫికెట్స్ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమ శాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పని చేసే స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కారేపల్లి,జూలై 02(విజన్ ఆంధ్ర) కారేపల్లి గ్రామానికి చెందిన ఎల్లంకి మ్యాగీకి బుధవారం ఎంపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కును ఎంపీ రఘురాం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనారోగ్య కారణంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎంపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ మేరకు 28 వేల రూపాయల చెక్కును బాధితురాలు తరుపు బాధ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, తొగర శ్రీను, షేక్ మజీద్ పాష,ఎల్లంకి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జూలై 02(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల మండల సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఎమ్మెల్యేకి నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

నాకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన గద్వాల మండలం నాకు ఎప్పటికీ ప్రత్యేకము, అదేవిధంగా ప్రతి ఎన్నికలలో నాకు గద్వాల మండలం ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలబడడం జరుగుతుంది. కాబట్టి నాకు రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది. ఏ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వం తో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల పనులు చేయడం జరిగినది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి



నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.

గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో గద్వాల మండలానికి 303 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలి ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుందని తెలిపారు. సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించు కోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గద్వాల మండల అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క వ్యాపార సంస్థలను కూడా మహిళలకు భాగస్వామ్యం చేస్తూ మహిళలు కూడా పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మహిళా శక్తి వంటి ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసి ప్రభుత్వం అహర్నిశలు మహిళల అభ్యున్నత కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.

గద్వాల నియోజకవర్గం లో నన్ను రెండోసారి గెలిపించి అవకాశం కల్పించిన ప్రజల కోసం నేను ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం జరిగింది. గద్వాల నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి మాజీ జడ్పిటిసి రాజశేఖర్, పి ఏ సి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు గోపిరెడ్డి , మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చక్రధర్ , మజీద్, అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, రంగన్న, నీలేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, లక్ష్మీకాంత్ రెడ్డి, నర్సింహులు ,హనుమంత్ రెడ్డి , గోపాల్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాసులు ,పూడూరు శ్యామ్, కేశవ్ రెడ్డి నరేందర్ రెడ్డి, గుర్రం సూరి, మన్యం, జగన్మోహన్ రెడ్డి, కృష్ణ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, రామచంద్ర, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయిజ లో నేరాల నియంత్రణకు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయండి

## బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి



అలంపూర్ జులై 02(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో అయిజ పోలీస్ స్టేషన్ లో పట్టణ ప్రజలతో కలిసి పట్టణంలో నేరాల నియంత్రణకు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయండని ఎస్.ఐ. తో మాట్లాడడం జరిగింది. వారి ఆదేశానుసారం జమ్మార్ జయన్న కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ అయిజ పట్టణంలో పెరిగిన జనాభా దృష్ట్యా,రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నది. అలాగే ప్రతి గురువారం నిర్వహించే వారా సంత కారణంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతుంది. నిత్యం అయిజ మండలంలోని 28 పైగా గ్రామ ప్రజలు, మల్లకల్ మండలంలోని 30 పైగా గ్రామ ప్రజలు, గట్టు మండలంలోని 20 పైగా గ్రామ ప్రజలు, వడ్డపల్లి మండలంలోని 10 పైగా గ్రామ ప్రజలు మరియు ఇటిక్యాల మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన ప్రజలు, వ్యాపారులు వస్తుంటారు. ఇలా అయిజ పట్టణం కు వచ్చి వెళ్లే వారిలో మంచి వారితోపాటు, దొంగతనాలు చేసేవారు కూడా ఉంటారు. అలాంటి దొంగలను పట్టుకోడానికి పట్టణం ఇరువైపులా సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయగలరని కోరారు.సీ.సీ కెమెరాలు ఉండటం వలన సమస్య వచ్చినప్పుడు, పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. మేము పోలీస్ స్టేషన్లో ఉన్నప్పుడు అయిజ పాత బస్టాండ్ లో ద్విచక్ర వాహనం దొంగలించారని, ఏక్లాస్ పురం చెందిన బాధితులు స్టేషన్కు రావడం జరిగింది.కావున 45 రోజుల్లోపు సీ.సీ కెమెరాలను పట్టణం ఇరువైపులా అమర్చవలసిందిగా కోరుతున్నాము. అమర్చలేని పక్షంలో, 500 మంది ప్రజలతో ధర్నాలు చేపడతామని అయిజ పట్టణ ప్రజల తరపున మీకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బి.నాగరాజు, రామ్, రాఘవేంద్ర, సంతోష్, వెంకటేష్, రాముడు, వేణు, రాముడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తు ఆహ్వానం

## ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్

గద్వాల జులై 02(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు ఒకేషనల్ విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీ ఎమ్ ఎల్ టి.సబ్జెక్టు లో బోధించడానికి.



ఎం డి. పాథాలజీ/మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/డిసిపి.

ఎం. ఎస్.సి. మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ /ఎంఎల్టి.

బి. ఫార్మసీ/ఎంఎస్సీ జెనెటిక్స్.

ఎంబిబిఎస్/ఎంబిబిఎస్(హెూమ్)/బిహెచ్ఎంఎస్

పీజీడీ. క్లినికల్ బయోకెమిస్ట్రీ,అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. 02-07-2025 నుండి 05-07-2025 శనివారం వరకు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయం గద్వాల నందు విద్యార్థులకు సంబంధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంకు జతచేసి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించగలరని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్ తెలిపారు

# తెల్ల చందనం చెక్కల అక్రమ రవాణా

## - ముగ్గురి అరెస్ట్?.. టన్ను చందనం చెక్కలు స్వాధీనం



చేవెళ్ల,జులై 02 (విజన్ ఆంధ్ర): తెల్ల చందనం చెక్కలను అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురిని మాదాపూర్ ఎస్వోటీ, చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఏసీపీ కిషన్ చేవెళ్ల పోలీస్ స్టేషన్లో మీడియాకు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని సంగ్లి జిల్లా ఉ ఒత్వాడి గ్రామం నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తాళ్ల పల్లిలో ఉన్న 'ఆంధ్రా పర్ఫ్యూమ్ ఫ్యాక్టరీ'కి అక్రమంగా గంధం చెక్కలు తరలిస్తున్నట్లు మాదాపూర్ ఎస్వోటీ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే చేవెళ్ల పోలీసులతో కలిసి మండల పరిధిలోని బస్తేపూర్ గేట్ వద్ద నేషనల్ హైవే 163పై వాహనాల తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్రకు చెందిన ఈచర్ డీసీఎం (ఎంహెచ్25ఏజే3689) నెంబర్గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. మొదట ఖాళీగా కనిపించింది. అయితే డ్రైవర్తో పాటు ఉన్న ఇద్దరు వ్యక్తులు పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో అనుమానం వచ్చి పూర్తిస్థాయిలో తనిఖీ చేయగా.. డ్రైవర్ కేబిన్ వెనుక భాగంలో కంటైనర్ టైపులో రహస్య విభాగం కనిపించింది. దాన్ని తెరిచి చూడగా ఫర్టిలైజర్ బ్యాగుల్లో చిన్న చిన్న చెక్క ముక్కలు ఉన్నాయి. అటవీ శాఖ అధికారులు సమాచారం ఇవ్వగా.. వాటిని సాంటాలమ్ అల్బమ్ శాస్త్రీయ పేరు కలిగిన తెల్ల చందనంగా నిర్ధారించారు. వెంటనే డీసీఎం డ్రైవర్ అబ్దుల్ అజీజ్, పర్ఫ్యూమ్ ఫ్యాక్టరీ సూపర్ వైజర్ కేవీపీ షఫైజ్, అమ్మిన వ్యక్తి విజయ్ హన్మంత్ మానేను అదుపులోకి తీసుకొని.. డీసీఎంను సీజ్ చేసి చేవెళ్ల పోలీస్ స్టేషన్కు తరలించారు. నాలుగు సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ తెల్ల చందనం చెక్కలు టన్ను (1000 కిలోలు) బరువున్నాయని, వీటి విలువ రూ.30 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు ఉంటుందని ఏసీపీ తెలిపారు. ముగ్గురు నిందితులతో పాటు ఫ్యాక్టరీ ఓనర్ నాగర్ గూడకు చెందిన అబ్దుల్లా కున్ని, మేనేజర్ సాధిక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ ఓనర్, మేనేజర్ పరారీలో ఉన్నారని త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. సమావేశంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, మాదాపూర్ ఎస్వోటీ ఇన్ స్పెక్టర్ సంజయ్, ఎస్సై సతీశ్ రెడ్డి, చేవెళ్ల ఎస్సై శిరీష, చిల్కూరు ఫారెస్ట్? ఆఫీసర్ రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ.. పరామర్శ ఆర్థిక సాయం



స్టేషన్ ఘన్‌పూర్, జులై 2 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండకు చెందిన రాజారపు రాజు, రామోజు కేదారి అనారోగ్యంతో మృతి చెందగా మండల మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బుధవారం ఆ కుటుంబాలను పరామర్శించి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, మారపాక కిషన్ కుమార్, మారపాక ప్రభుదాస్, మారపాక ప్రభాకర్, మారపాక రామచందర్, మారపాక శ్రీనివాస్, మారపాక సంపత్, ఉమ్మగోని రాజు,శ్రీ రామోజు ఆంజనేయులు, అక్కనపల్లి వెంకటయ్య, అక్కనపల్లి సత్తయ్య, అక్కెనపల్లి బుచ్చయ్య, కుంబోజు గౌరేష్, బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజ్ విద్యార్థులకు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కార్యక్రమం

## సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ రాజు




గద్వాల జులై 02(విజన్ ఆంధ్ర) : సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని జోగులాంబ గద్వాల సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ రాజు అన్నారు.జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బుధవారం సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా గద్వాల్ పట్టణం లో కొట్టం కాలేజ్ విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ

కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ %ూాఖ ఖీ×ూజూ ఎథ్రఖ్ఖుజూజూ% లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ %ఖజూని టఃఱశ్రీవ% ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉ ంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు సీఐ అవగాహన కల్పించారు.మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని అలాంటి వారు ఓటీపీ అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు.ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి %చీజఞా జూశీషశ్రీ (ఱషఱ.ఱవవఙశ్రీఱఅవ.స్త్రశీఙ.ఱఅ)%లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కానిస్టేబుల్ రమేష్ ఆచారి, గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ బి రాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద నియంత్రణ చర్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష -మంత్రి పొంగులేటి



నిర్మల్ జులై 2 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : గోదావరి, కృష్ణా నది పరివాహక జిల్లాల కలెక్టర్లు వరద నివారణ చర్యలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి కల సాకారం కావాలని మంత్రి ఆదేశించారు. అలాగే భూభారతి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో వరద నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. సమగ్ర విపత్తు నిర్వహణ పుస్తకాన్ని ఇప్పటికే రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దశలవారీగా కొనసాగుతోందని, అర్హులైన వారందరికీ సొంత ఇల్లు కల్పించేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జిల్లాలో భూభారతి చట్ట అమలులో భాగంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజల దరఖాస్తులను స్వీకరించామని, నోటీసులు జారీ చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# మున్నూరుకాపు సోషల్ మీడియా కన్వీనర్ గా సుధీర్ కుమార్ నియామకం...



బాన్సువాడ జులై 2 (విజన్ ఆంధ్ర): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో బుధవారం మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరు కాపు యువత, మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గం ఎన్నికలలో బాన్సువాడ కి చెందిన జీ. సుధీర్ కుమార్ కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియామతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నీలం సంజీవ్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జిల్లాలోని మున్నూరుకాపు రైతుల కోసం, విద్యార్థుల హాస్టల్స్ కొరకు, బీసీ రిజర్వేషన్ల పెంపు కొరకు పోరాడతానని, కాపు జాతి ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని, కామారెడ్డి జిల్లాలోని బీసీ హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిశెట్టి మోహన్, యువత రాష్ట్ర కార్యదర్శులు దొంగ్లి శ్రీనివాస్, నూతన కార్యవర్గ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



బాన్సువాడ జులై 2 (విజన్ ఆంధ్ర): అంగన్వాడీల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ సహకార సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ని యూనియన్ నాయకురాలు మహాదేవి ఆధ్వర్యంలో కలిసి సమస్యలు విన్నవించారు. వర్షాకాలం వచ్చినందున అంగన్వాడి సెంటర్ ఆవరణల లో పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించాలని, అంగన్వాడి సెంటర్ల లో షాబాద్ రాళ్లు దిగిపోయి పాములు తేళ్లకు నిలయమైందని అన్నారు. అంగన్వాడి సెంటర్లలో టీచర్ పోస్టులు, ఆయా పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. సెంటర్లలో తాగునీటి సౌకర్యం లేదని, బాత్రూం, వంటశాలలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మౌలిక వసతులు, కనీస సౌకర్యాలు తీర్చకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని సి ఐ టి యు నాయకులు ఖలీల్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకన్న ముందు అంగన్వాడీ టీచర్లను మా సొంత బిడ్డల్లాగా చూసుకుంటామని హామీ ఇచ్చింది కానీ ఇంతవరకు అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. అంగన్వాడీ టీచర్ల స్థానిక సమస్యలు ఇప్పటివరకు అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా 10 సంవత్సరాల నుండి వంట సామాన్లు లేవు అదేవిధంగా అంగన్వాడికి పక్కా భవనాలు లేవన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ డీఏవో అనిల్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు మహాదేవి, శివగంగ, సెక్టర్ లీడర్ రేణుక, గౌరమ్మ, శివ జ్యోతి, సవిత తదితరులు పాల్గొన్నారు.

# 21 లక్షల,15 వేల అక్రమ మద్యం ధ్వంసం- జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్

చింతల మానేపలి,జులై 02, (విజన్ ఆంధ్ర) : కొమ్మురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపలి గ్రామం లో మద్యం బాటిళ్లను రోడ్ రోలర్ తో తొక్కించిన ఎస్పీ కాంతి లాల్ పాటిల్.. 21 లక్షల ,15000, రూపాయల పట్టు బడ్డ మద్యం అమ్మరాదు. చట్టం ప్రకారం ధ్వంసం చేశాం, జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్, జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ డి ఎస్ పి రామానుజ , సీ ఐ ముత్యం రమేష్,ఎస్ ఐ ఇస్లావత్ నరేష్ పోలీసులు .... నాలుగు కేసుల్లో,, 2024 ఫిబ్రవరి 25న రాత్రి పట్టుబడ్డ మద్యం.... 21 లక్షల మద్యం......... కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం పోలీస్ స్టేషన్ ముందు అక్రమ మద్యం ను పట్టుకున్న ,రోడ్ రోలర్ తో తొక్కించి మద్యం బాటిల్లను ధ్వంసం చేసి వివరాలు వెల్లడించారు.



# రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా జరగాలి

- అధికారులను ఆదేశించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



కాగజ్ నగర్ టౌన్, జూలై 02, (విజన్ ఆంధ్ర) కుమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బీట్ మార్కెట్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం రోజు ఎరువుల సరఫరా జరుగుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఎరువుల సరఫరా సక్రమంగా జరగడంలేదని తాము ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. కాగజ్ నగర్ వ్యవసాయ అధికారి రామకృష్ణ మరియు పి ఏ సీ ఎస్ సిబ్బందిని పిలిపించి రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రతి రైతుకు ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియా ఇస్తామని రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని వారు ఎమ్మెల్యే కి సిబ్బంది తెలిపారు.

# దేశిదారు తరలిస్తున్న కారు పట్టివేత



కాగజ్‌నగర్ టౌన్, జూలై 02, (విజన్ ఆంధ్ర) : కుమ్మరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్నం లో మంగళవారం రాత్రి మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలోని వివిధ గ్రామాలకు అక్రమంగా దేశీదారు తరలిస్తున్నారనే సమాచారముతో కాగజ్ నగర్ పట్టణములో వాహన తనిఖిలు నిర్వహించిగ స్విఫ్ట్ డీజర్ కార్ లో తరలిస్తున్న మహారాష్ట్ర కీ చెందిన (17) కార్టన్ల దేశీదారును కారును స్వాదీనపరచుకొని దేశిదారు తరలిస్తున్న కౌటాలకి చెందిన దుర్గం సాయిని అధుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు. పట్టుకున్న మద్యము విలువ సుమారు 68000/- రూపాయలు అని తెలిపారు. ఈ తనిఖిలలో ఎస్ఐ పి.లోభానంద్, కానిస్టేబుళ్లు కుమార్, రాజ్ కుమార్, హుస్సేన్, మండల్ పాల్గొన్నారని తెలిపారు

## కౌటల మండలంలో మహిళా కమిటీ ఏర్పాటు

కౌటాల, జూలై 02, (విజన్ ఆంధ్ర) : కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు, సిర్పూర్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలితా అక్క ఆధ్వర్యంలో కౌటల మండల మహిళా కమిటీ ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బండు పటేల్ , అలాగే ఇతర ముఖ్య నాయకులు పాల్గొని మహిళల పాత్ర, బాధ్యతలపై చర్చించారు. మహిళా కమిటీ ద్వారా గ్రామ స్థాయిలో మహిళల సమస్యలను పరిష్కరించడానికి, నాయకత్వాన్ని అభివృద్ధి చేయడానికి, సంఘటితంగా ముందుకెళ్లేలని లలితా అక్క అన్నారు. కౌటల మండల మహిళా కమిటీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో సమాజ హితానికి పాటు పడాలని నాయకులు తెలిపారు. కౌటాల మండల మహిళా కన్వీనర్ గా దుర్గం మమత, కో కన్వీనర్ గా ఎలకటూరి సుజాత, జనరల్ సెక్రటరీగా మోర్లె పద్మ కార్యదర్శులుగా దుర్గం సంగీత, చాటరే స్వప్న, జామీడే అంజలి తుమ్మిడి హేటి గ్రామ అధ్యక్షులుగా నందిపేట వనిత నియామించడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి - ఆడే గజేందర్



నేరడిగొండ, జూలై 02 ,( విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులుతో ముఖ్య సమావేశంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌స్థాయి బాధ్యులు సిద్ధంగా ఉండాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. అదే సమయంలో నాయకులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యాచరణ గురించి వివరించాలని శ్రేణులకు సూచించారు. బుధవారం నేరడిగొండ లోని ఆయన నివాసం లో బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ విజయం కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తల దేనన్నారు. బోథ్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలందరూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలను, అభివృద్ధిని వివరిస్తూ పనిచేయాలని శ్రేణులకు సూచించారు ఈ సమావేశంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్%ఱ%నేరడిగొండ మండల కన్వీనర్ ఆడే వసంత్ ,తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గొర్ల రాజు యాదవ్, నారాయణ సింగ్, తలమడుగు మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, భీంపూర్ మండల కన్వీనర్ అశోక్ , తాంసి మండల కన్వీనర్ కొడల నారాయణ,గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్, సిరికొండ మండల కన్వీనర్ షేక్ ఇమామ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ ముస్తఫా, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, వివిధ మండల కార్యకర్తలు, నాయకులు,యువ నాయకులు పాల్గొన్నారులిలి

# స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

## చేతి వృత్తిదారులకు ప్రభుత్వపరంగా చేయూతని అందించాలి...

## - ఆదిలాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు టెహరే రమేష్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 02, (విజన్ ఆంధ్ర) : ఓవైపు కార్పొరేట్ జువెలరీ షాప్ లతో పోటీ పడలేక బంగారం ధరలు నానాటికి ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో చేతి వృత్తులకు చేతనందించవలసిన ప్రభుత్వమే నేడు కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు మద్దతుగాఉండడానికి ఖండిస్తున్నాం ఆదిలాబాద్ స్వర్ణకార సంఘ భవనంలో జరిగిన సమావేషంలో ఆదిలాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ...రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో సుమారు రూ"700 కోట్ల పెట్టుబడితో మలబార్ గోల్డ్ వారు ఏర్పాటు చేస్తున్న కర్మగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించబోతుండడాన్ని ఆదిలాబాద్ జిల్లా స్వర్ణకార సంఘము తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉండడాన్ని విరమించుకొని చేతివృత్తుదారులకు చేయూతను అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. వేణుగోపాల్, కోశాధికారి. రంగు రాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారం

## ముఖ్యఅతిథిగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్





చదువును అ భ్యసించి గొప్ప సైంటిస్ట్ గా దేశానికి పన్నె తెచ్చిన ఆ మహానుభావుడిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులను అభ్యసించి గొప్ప హోదాలో స్థిరపడాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. అలాగే తమ పిల్లలు సెల్ ఫోన్‌కు ఆకర్షితులై సోషల్ మీడియా ద్వారా చెడిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతిక్షణం పిల్లలను గమనిస్తూ సెల్ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. అనంతరం .ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన క్షత్రియ కాలేజ్ విద్యార్థిని బైపీసీ లో 984 మార్కులు సాధించిన కుదుసియా తబుసం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం విద్యార్థిని రెహిల అఫ్రీన్ 899, మరియు ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో బైపిసి విద్యార్థిని షిఫా కులుసుం 967, అలాగే మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఆర్మూర్ విద్యార్థిని 935 మార్కులు సాధించిన ముబసిర కషఫ్, మరియు పదవ తరగతి భాషిత స్కూల్ విద్యార్థిని 572 మార్కులు సాధించిన మహీన్ ఫాతిమా, జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాల విద్యార్థిని కి 511,మార్కులు సాధించిన సయ్యద్ సన, సెంటెన్స్ స్కూల్ విద్యార్థిని 475 మార్కులు సాధించిన కుల్సుమ్ ఫాతిమా, అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థిని 454 సాధించిన రుణ కల్లూరు, వీరందరికీ ప్రోత్సాక బహుమతులను ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ , మరియు ఎం ఎన్ బేగ్ జహీద్ కార్యదర్శి , మంజూరు మొహిద్దిన్ సాబ్ జిల్లా అధ్యక్షులు నిజామాబాద్, అస్లాంబిన్ మొహిసిన్ ఆర్మూర్ అధ్యక్షులు, మరియు వాజిద్ , మజీద్, రఫీ, ఏ ఆర్ కాలిద్, జకృద్దీన్, ఆబిద్ వా జుద్దీన్, మజీద్, వీరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, అర్గుల్ నర్సయ్య, రాంప్రసాద్, నారా గౌడ్ ,నూకల శేఖర్, శ్రీకాంత్ గౌడ్, కె.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు

# గుస్సాడి కళా బృందం టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె ను పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే:

ఉట్నూర్ ,జూలై 02 , (విజన్ ఆంధ్ర ) హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుస్సాడి కళ బృందం టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె కనక అయతీను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.డాక్టర్లతో మాట్లాడి ఆయతి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం తనవంతుగా 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి,తదితరులు ఉన్నారు.



# జిల్లా కేంద్రంలో పిసిఆర్, పిఓఏ చట్టాలను సమీక్షించడానికి జిల్లా స్థాయి నిఘా , పర్యవేక్షణ కమిటీ సమావేశం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 02, (విజన్ ఆంధ్ర ) షెడ్యూల్ కులాల అభివృద్ధి విభాగం పి సి ఆర్ చట్టం 1955 (పి ఓ ఏ ) చట్టం 1989 అమలును సమీక్షించడానికి జిల్లా స్థాయి నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశం. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంఎల్‌ఏ పాయల్ శంకర్ లు ముఖ్య అతిథిగా పాల్గొని యాక్ట్ పై నూతన కమిటి సభ్యులకు పలు సూచనలు సలహాలు చేశారు .

ఎజెండా అంశాలు

కమిటీ సభ్యుల కార్యకలాపాలు

2024 సంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ,ఎస్టీ పిఓఏ, చట్టం కేసులు , పిసిఆర్ చట్టం 1955 కేసులు

2025 సంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లా సబ్-డివిజన్ వారీగా ఆదిలాబాద్ ఎస్సీ ఎస్టీ , పి ఓ ఏ. చట్టం కేసులు , పిసిఆర్ చట్టం 1955 కేసులు (27-06-2025 వరకు)

27-06-2025 నాటికి ఆదిలాబాద్ సబ్-డివిజన్ యొక్క ఎస్సీ ,ఎస్టీ, పి ఓ ఏ చట్టం యొక్క యు ఐ కేసులు

ఉట్నూర్ డివిజన్ కేసుల వివరాలు %ఱ% యు ఐ కేసు వివరాలు



2025 సంవత్సరంలో ఎస్సీల బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాలు

2025 సంవత్సరంలో ఎస్టీల బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాల పై సమీక్షించారు.

ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ.... నూతనంగా ఎంపికైన ఎస్సీ ఎస్టీ కమిటి సభ్యులను అభినందిస్తూ కమిటి సభ్యులు చురుకుగా పనిచేయాలని, ఎస్సీ ఎస్టీ చట్టాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, నేరాలు జరగకుండా చూడాలని, పిసిఆర్ ఆక్ట్ 1955, పిఓఏ ఆక్ట్ 1989

పౌర హక్కుల రక్షణ చట్టం 1955, అనుసూచిత కులముల అనుసూచిత జనజాతుల (అత్యాచార నివారణ)చట్టము 1989 యొక్క ఉద్దేశం సమాజం లో మార్పు కొరకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.

కొత్తగా ఎన్నికైన కమిటి సభ్యులు, అధికారుల పాత్ర కీలకమైందని, సరైన రీతిలో ఈ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఎస్సీ ఎస్టీ ప్రాధాన్యతనిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్ ను అభినందించారు

అందరి సమన్వయంతో ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేయాలనీ అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని , నిరంతరం ప్రతీ రోజూ గ్రామాల్లో పర్యటించి ఎస్సీ ఎస్టీ లకు సమాజానికి మంచి చేసేలా కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్లాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అంతకుముందు షెడ్యూల్డ కులాల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం లో ఉన్న విధి విధానాల పై వివరించారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపల్ కమిషనర్ CVN రాజు కి సమ్మె నోటీస్ అందించిన AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్.



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 02 ,( విజన్ ఆంధ్ర) ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మెరుగు చిరంజీవి ఆధ్వర్యంలో ఈ నెల జులై 9 న దేశ వ్యాపితంగా జరిగే సమ్మెకు సంబంధించిన నోటీస్ మున్సిపల్ కమిషనర్ సి వి ఎల్ రాజు కి ఇచ్చే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం ముఖ్యతిథిగా పాల్గొని సమ్మె నోటిస్ ను కమిషనర్ సివిఎన్ రాజు కి అందించినానంతరం మున్సిపల్ కార్మికులకు ఈ నెల వేతనాలు వెంటనే ఇవ్వాలని సివిఎన్ రాజు తో పాటు శానిటేషన్ S.Iలు నరేందర్, శంకర్ల కు విన్నవించడం జరిగింది. ఎందుకంటే ఈ నెల 6 తారీకున పీరీల పండుగ జూలూస్ ఉంటదని ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు కు, శానిటేషన్. S.I లకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, నారాయణ రెడ్డి, యూనియన్ సలహా సలహాదారులు చంద్రశేఖర్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు ఉషాన్న, అశోక్, కోశాధికారి ఉప్పరి సురేష్, శ్రీను, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## అభ్యసన సామర్థ్యాల సాధన దిశగా విద్యాబోధన సాగాలి: జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య



కరీంనగర్, జూన్ 02 (విజన్ఆంధ్ర ప్రతినిధి): అభ్యసన సామర్థ్యాల సాధన దిశగా విద్యాబోధన సాగాలని జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య అన్నారు. నగరంలోని సప్తగిరి కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య సందర్శించారు. ఉదయం పాఠశాల ప్రారంభమైన సమయంలో పాఠశాలలో జరుగుతున్న ప్రార్థనను, ఇతర కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. 9వ,మరియు 10వ,తరగతులలో జరుగుతున్న జీవశాస్త్ర, గణిత శాస్త్ర బోధనాభ్యాసన ప్రక్రియలను పూర్తిస్థాయిలో పీరియడ్ అయిపోయేంత వరకు కూర్చుని తరగతి గది బోధనలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి జీవిత ఆశయం ఉండాలని జీవిత ఆశయం, వృత్తి వేర్వేరు అంశాలని వృత్తే జీవిత ఆశయం కాదని, జీవిత ఆశయం అనేది సమాజ హితము దేశహితంగా సాగాలని వారు సూచించారు. జీవిత ఆశయ సాధనకు చేపట్టే వృత్తిని మార్గంగా ఎంచుకోవాలని మార్గదర్శనం చేశారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై బోధన అభ్యసన సామర్థ్యాల సాధన దిశగా విద్యాబోధన సాగాలని, ప్రతి పీరియడ్ నిత్య నూతనంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తయారు కావాలని, విద్యార్థులకు బోధించే ముందు మనం బాగా ప్రాక్టీస్ చేసుకోవాలని అప్పుడే పూర్తిస్థాయిలో అనుకున్న విద్యా లక్ష్యాలు సాధిస్తామని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని ఆ దిశగానే మన ఆలోచనలు సాగాలని వారు సూచించారు. బోధన అనేది బాధతోనో, బాధ్యతతోనో కాకుండా సంతోషంగా, ఆనందిస్తూ ఆస్వాదిస్తూ బోధనను అందించాలని అప్పుడే పాఠశాల వాతావరణం అహ్లాదకరంగా తీర్చిదిద్దబడుతుందని వారు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల సంఖ్య పెంపు కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని వారి ఈ సందర్భంగా సూచించారు. జిల్లా విద్యాధికారి వెంట జిల్లా విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త మిల్కూరి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇసిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు..




ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర.జూలై 2 : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇసిజి ఫౌండేషన్ వైద్యుల నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇసిజి ఫౌండేషన్ ప్రధాన సలహాదారు డా. లక్ష్మీకాంతం , రిటైర్డ్ ఐ ఎ ఎస్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్యులు చేస్తున్న సేవలు, ముఖ్యంగా మానసిక ఆరోగ్యం, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వారు చూపిన ధైర్యాన్ని ప్రశంసించారు.

డా. మార్కండేయులు సెక్రటరీ మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, ప్రఖ్యాత వైద్యుడిగా పేరొందిన డా. బిదాన్ చంద్ర రాయ్ జయంతిని గుర్తు చేస్తూ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఆయన చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో వైద్యుల పాత్రను వివరించారు. ఈ సందర్భంగా డా. వెంకట్ నోముల రాసిన డా. మార్కండేయుల జీవిత విశేషాల పత్రికను ముఖ్య అతిథి ఆవిష్కరించారు. 154 సార్లు రక్తదానం చేసిన అత్యున్నత రికార్డు,వేల సంఖ్యలో మొక్కలు నాటి పచ్చదనానికి తోడ్పాటు, ఉచిత వైద్య శిబిరాలు,వివిధ మానవీయ సేవా కార్యక్రమాలగురించి ఆ పత్రిక లో వివరించారు. డా. రవీందర్ మాట్లాడుతూ, “వైద్యుల కర్తవ్యం రోగాన్ని మాన్పడమే కాదు... ప్రకృతిని కూడా కాపాడటం” అని అన్నారు. ముఖ్య అతిథి పలువురు వైద్యులను సత్కరించారు. కోవిడ్ సమయంలో వైద్యులు ఎదుర్కొన్న శారీరక, మానసిక ఒత్తిడులను, సేవలో ఉన్న వారి త్యాగాలను ఆయన ప్రస్తావిస్తూ ఇసిజి ఫౌండేషన్ సేవలపై అభినందనలు తెలియజేశారు. ప్లాస్టిక్ దౌష్ట్యాన్ని నివారించేందుకు, భారతదేశంలో పచ్చదనం పెంచే లక్ష్యంతో ఇసిజి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రత్యేకంగా గుర్తింపు పొందాయన్నారు. డా. వెంకట్ నోముల మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యత, దానికి సంబంధించిన అపోహలు తొలగించాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా. సునిత, డా. విద్యాసాగర్, డా. అలీ, డా. ఇరేశ్, డా. ఉమా మహేశ్వరి, డా. రామకృష్ణ, సుధర్శన్ (బార్క్), శాంతన్ కుమార్ (ఇస్రో)ఇతర ఇసిజి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

కరీంనగర్, జూన్ 02 (విజన్ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్ర%శీ% కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదా%శీ%ను మంగళవారం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం, వి.వి ప్యాట్ ల గదుల్లో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో కే.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాణపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం నందు తనిఖీ నిర్వహించిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్



కాణిపాకం, జులై 02 ( విజన్ ఆంధ్ర ) :స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం నందు తనిఖీ నిర్వహించిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, అన్నదానంలో భోజనం రుచి పై భక్తులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది, భక్తులకు ప్రతిరోజు ఇదే విధమైన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అన్నదానం ఏఈఓ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవరత్నగా పాస్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఎంపిక

జహీరాబాద్ జులై 02 (విజనఆంధ్ర): జాతీయ ఉత్తమ సేవరత్న అవార్డు -2025సంవత్సరమునకు గాను ప్రముఖ సంఘ, సమాజ సేవకులు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటివారు సభ్యులు ప్రకటించారు. ఈ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ప్రశాంత్ పాస్టర్ కు హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సంధర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ నందు 2025 జాతీయ సేవరత్న అవార్డును నిస్వార్థమైన స్వచ్ఛంద సేవకులు, సంఘ సేవకులు కుల మత వర్గాభేదాలు లేకుండా మనుషులంతా ఒక్కటేనని చాటి చెపుతూ నిరంతరం ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి పెట్టేస్తా ప్రార్థన మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డులో ప్రధానానికి సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైన పాస్టర్ ప్రశాంత్ బెంజిమెన్ మాట్లాడుతూ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికు కావడం సంతోషం కలిగించిందని ఈ అవార్డు ఎంపిక ద్వారా మున్ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుటకు ప్రోత్సాహకంగా ఉందని రానున్న రోజులలో ఇంకా ఎక్కువ మొత్తంలో సేవా కార్యక్రమాలు చేయడానికి శా యాశక్తుల కృషి చేస్తానని, అవార్డు రావడానికి ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డ్ ఎంపిక పత్రాన్ని అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలకక్షన్ కమిటీ మెంబర్ సామ్రాట్ గోవర్ధన్, పల్పనూరి శేఖర్, కొనదొడ్డి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..

చిత్తూరు, జులై 02 ( వాళ్ళు ఆంధ్ర ) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగును.., బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఒకటవ వార్డు, యం.అగ్రహారంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ...

ముందుగా దొడ్డి పల్లెలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ.., ఎమ్మెల్యేలు...

యం.అగ్రహారంలో సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,

ఘన స్వాగతం పలికిన యం.అగ్రహారం తెలుగు తమ్ముళ్ళు.., ఆ ప్రాంత ప్రజలు...

కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన పై సంతృప్తితో పాటు హర్షం వ్యక్తం చేసిన యం.అగ్రహారం ప్రజానీకం...

ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా యం.అగ్రహారంలోని ప్రతి గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ప్రజలకందిస్తూ.. ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ.., కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజానికానికి వివరించిన ఎంపీ, ఎమ్మెల్యేలు...

కేంద్ర ప్రభుత్వం సహకారంతో..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.., రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం వైపు పయనిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్....

అర్హులైన ప్రతిఒక్కరికీ.. సూపర్ సిక్స్ పథకాలను చేరువచేస్తున్నాం... పేదలు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం..

మనది మాటలు ప్రభుత్వం కాదు...చేతుల ప్రభుత్వం...

అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామన్న ...

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు...


చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్..

ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న..

చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్,, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర కార్పొరేషన్ మేయర్ కుమారి అముద, చూడా ఛైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత టీడీపీ సీనియర్ నేత కాజూరి బాలాజీ, తదితరులు...



# దుఃఖానికి మూలం అవిద్య - అవిద్యను తొలగిస్తేనే దుఃఖ నిర్మూలన సాధ్యం



బౌద్ధ పరిభాషలో అవిద్య అంటే సరియైన జ్ఞానం లేక పోవటం - విద్య అంటే సరియైన జ్ఞానం ఉండటం.

దుఃఖం అంటే ఏమిటి?. సుఖం అంటే ఏమిటి? - దుఃఖం అంటే ఒకే ఒక్క మాటలో చెప్పాలంటే... మానసిక వేదన. అదిపరిహరించదగినది(వదిలించుకో దగినది).సుఖం అంటే ఒకే ఒక్క మాటలో చెప్పాలంటే... మానసిక ఆనందం.అది పొంద దగినది(నిలుపుకో దగినది).ఉదయించిన సూర్యుడు అస్తమించడానికి పరుగులు తీసి నట్లు, ప్రవహించే నది సముద్రంలో కలిసేందుకు పరవళ్ళు తొక్కి నట్లు - లోకం లోని మనుషులందరూ ఆనందాన్ని పొందే శాంతి మార్గాన్ని వదిలి పెట్టి - దుఃఖం, అశాంతి వైపుకు పరుగులు పెడుతున్నారు.లోకంలో సాధారణంగా చాలా ఎక్కువ మంది మానసిక ఆనందాన్ని (సుఖాన్ని) పొందే మనో వాక్కాయ కర్మలను వదిలి పెట్టి - మానసిక వేదన (దుఃఖాన్ని) కలిగించే మనో వాక్కాయ కర్మల వెంట పరుగులు పెడుతుంటారు - అకుశలమైన మనో వాక్కాయ కర్మల ద్వారా పొందే ఆనందం సరియైనది కాదు - ఆ అకుశల కర్మలు తాత్కాలికంగా ఆనందాన్ని కలిగించినా, అంతకు మించిన ఎన్నో రెట్లు దుఃఖాన్ని అవి వెంట తీసుకు వస్తాయి.అందుకే ఎన్నో సంపదలు ఉన్న వాళ్లు సైతం, తమ సంపదల ద్వారా తాత్కాలిక ఆనందాన్ని, శాంతిని పొందుతున్నారే తప్ప - శాశ్వత ఆనందాన్ని, శాంతిని పొందలేక పోతున్నారు.బుద్ధుడు తాను జ్ఞానోదయం పొందడానికి ముందే, సిద్ధార్థునిగా ఉన్నప్పుడే మానవులంతా దుఃఖంలో ఉన్నారని తెలుసుకున్నాడు - ఆ దుఃఖానికి కారణాన్ని, దానికి నివారణను అన్వేషించేందుకు మహాభి నిష్క్రమణం చేశాడు.ఆరు సంవత్సరాల కఠోర శ్రమ, పరిశోధన అనంతరం తాను స్వయంగా దుఃఖానికి సంబంధించిన సమగ్ర, పరిపూర్ణ జ్ఞానాన్ని పొంది బుద్ధుడైనాడు.గౌతమ బుద్ధుడు దుఃఖం గురించి, దుఃఖ కారణం గురించి, దుఃఖ నివారణ గురించి, దుఃఖ నివారణా మార్గం గురించి శాస్త్రీయంగా, స్వానుభవంతో పరిశోధన చేసి విజయం సాధించాడు.

దుఃఖానికి కారణం మానసిక వాంఛలు - అవి కోరికలు కావు. కోరికలు భౌతికమైనవి. వ్యక్తి అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి కుశలమైన కోరికలు తప్పనిసరి.

అన్నింటినీ త్యజించిన సన్యాసులు కూడా, వారు తమ ముక్తి మార్గంలో అభివృద్ధిని సాధించాలని కోరుకుంటారు. కుశలమైన, ధర్మబద్ధ మైన కోరికలు ఆక్షేపణ కాదు - అందుకే బుద్ధుడు తన దమ్మపదం లో చాలా చోట్ల గృహస్థులు కుశలమైన కోరికలు కలిగి ఉండి, ఉత్సాహంతో పురోగమించాలని ప్రబోధిస్తాడు.

అకుశలమైన కోరికలు వ్యక్తికి, సమాజానికి హానిని కలిగిస్తాయి - అందుచేత బుద్ధుని ధర్మ ప్రబోధం ప్రకారం గృహస్థులందరూ అకుశలమైన కోరికలను విడనాడి - కుశలమైన కోరికలు కలిగి ఉండాలి. కోరికలు - వాంఛలు దాదాపుగా ఒకే అర్థాన్ని ఇచ్చే పర్యాయ పదాలుగా ఉన్నప్పటికీ, బుద్ధుడు ఆ పదాలను ఉపయోగించిన సందర్భాలు, ఉద్దేశాలు వేరుగా ఉంటాయి.భౌతిక విషయాలకు సంబంధించి కోరికలు అనే పదాన్ని - మానసిక విషయాలకు సంబంధించి వాంఛలు అనే పదాన్ని ఉపయోగించటం సకల ఆధ్యాత్మిక జగత్తుకు సాధారణ విషయం.

వాంఛ నిజ తత్వం ఏమిటి?

వాంఛ అగ్ని వంటిది. అది మనసులో నిరంతరం జ్వలిస్తూ ఉంటుంది. అందుకే బుద్ధుడు మనసుకు శాంతి ఉండాలంటే వాంఛను పూర్తిగా ఆర్పి వేయమని చెబుతాడు.వాంఛ దేని వల్ల పుడుతుంది?

ఇష్టాఇష్టాల వల్ల వాంఛ పుడుతుంది. తనకు ఇష్టమైన వాటి పట్ల కావాలి, అవి కావాలి, అవి మళ్ళీ మళ్ళీ కావాలి అనే రాగ జనితమైన వాంఛ పుడుతుంది - అలాగే తనకు ఇష్టం లేని వాటి పట్ల వద్దు, అవి వద్దు, అవి అసలు వద్దే వద్దు అనే ద్వేష పూరితమైన వాంఛ పుడుతుంది.ప్రతి మనిషి మనసులో తనకు ఇష్టమైన వాటి పట్ల రాగ పూరితమైన వాంఛ - తనకు ఇష్టం లేని వాటి పట్ల ద్వేష పూరితమైన వాంఛ పుడుతుంది - ఈ రాగ ద్వేష సహితమైన వాంఛ ఒకసారి కాదు, అనేక సార్లు కాదు, నిరంతరం అనుక్షణం మనసులో వాంఛ జ్వలిస్తూ శాంతికి ప్రతి బంధకంగా ఉంటుంది - బుద్ధుడు ఈ వాంఛను పూర్తిగా ఆర్పి వేయడానికి తాను కనుగొని - ఆచరించిన అష్టాంగ మార్గాన్ని బోధించాడు.మనం ఈనాడు వాడుతున్న వాంఛ అనే పదాన్ని, బుద్ధుడు తన కాలంలో తృష్ణ అని వాడి నట్లు బౌద్ధ గ్రంథాల ద్వారా మనకు తెలుస్తుంది.

రాగ ద్వేష సహితమైన వాంఛ లేదా తృష్ణ జనించడానికి నాలుగు లోక ద్వంద్వాలు ఆధారంగా ఉంటాయి.నాలుగు లోక ద్వంద్వాలు ఏవి?

సుఖము - దుఃఖము, లాభము - నష్టము, కీర్తి - అపకీర్తి, నింద - ప్రశంస. ఈ నాలుగు లోక ద్వంద్వాలు మానవులందరికీ అనుభవం లోకి వస్తాయి. సుఖము, లాభము, కీర్తి, ప్రశంస అనుభవం లోకి వచ్చినప్పుడు ఇవి కావాలి కావాలి అనే రాగ పూరిత తృష్ణ జనిస్తుంది - దుఃఖము, నష్టము, అపకీర్తి, నింద కలిగినప్పుడు ఇవి వద్దు వద్దు అనే ద్వేష పూరిత తృష్ణ జనిస్తుంది.అలాగే ప్రతి వ్యక్తికి తన ఆలోచన పట్ల, తన మాటల పట్ల, తన చర్యల పట్ల, తన ఉద్దేశాల పట్ల, తన సంకల్పాల పట్ల, తన లక్ష్యాల పట్ల, తన మార్గం పట్ల, తన ఆచరణ పట్ల అపరిమితమైన ప్రీతి, ఇష్టము, బంధము, వాంఛ ఉంటాయి - వీటిని ఎవరైనా తృణీకరించినా, విమర్శించినా ఆ వ్యక్తికి చాలా అయిష్టము, అసహనము, కోపము, ద్వేషము కలుగుతాయి - వాటిని ఇతరులు గౌరవించినా, ప్రశంసించినా. ఆదరించినా చాలా ప్రీతి, ఇష్టము, సంతోషము కలుగుతాయి.అంటే తాను ఇష్ట పడే వాటిని ఆమోదిస్తే కావాలి, కావాలి అనే రాగ పూరిత మైన తృష్ణ మనసులో పుడుతుంది - తాను ఇష్ట పడే వాటిని విమర్శించితే వద్దు, వద్దు అనే ద్వేష పూరిత మైన తృష్ణ పుడుతుంది.పంచేంద్రియాలు గొప్ప జ్ఞానేంద్రియాలు.మనసుతో కలిపి ఇవి ఆరు ఇంద్రియాలు - మనిషి మనుగడకు, భౌతికాభివృద్ధికి, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి మూలాధారాలు ఈ ఆరు ఇంద్రియాలు. ఈ ఆరు ఇంద్రియాలకు తగు విశ్రాంతి ఇవ్వక - వాటిని చాలా అతిగా వినియోగించటం ద్వారా, మనిషి ఎన్నో శారీరక, మానసిక రుగ్మతలకు గురి కావటం జరుగుతుంది. ఫలితంగా మనిషి అంతులేని దుఃఖంలో పడి పోతున్నాడు.ఆరు ఇంద్రియాలు అనుక్షణం స్పర్శ ను కాంక్షిస్తూ, తృష్ణతో రగిలి పోతుంటాయి - కళ్ళు దృశ్య స్పర్శ కోసం, చెవులు శబ్ద స్పర్శ కోసం, ముక్కు వాసన స్పర్శ కోసం, నోరు మాటల స్పర్శ - మరియు జిహ్వ స్పర్శ కోసం, దేహం శరీర స్పర్శ కోసం, మనసు ఆలోచన అనే స్పర్శ కోసం తహతహ లాడుతుంటాయి - ఇంద్రియాలు స్పర్శ కోసం తహతహ లాడటం అంటే, వ్యక్తిలో నిలువెల్లా తృష్ణ జ్వలించడమే తప్ప వేరు కాదు.దాదాపుగా ఇతర అన్ని ధ్యాన పద్ధతులలో ఇంద్రియాలను తృప్తి పరుస్తూ సాధన చేపించటం జరుగుతుంది - కానీ... బుద్ధుని విపశ్యనలో మాత్రం ఆరు ఇంద్రియాలకు విశ్రాంతిని ఇస్తూ, వాటిని నిగ్రహిస్తూ, ఇంద్రియ వాంఛలను అదుపు లోకి తీసుకు వస్తూ సాధన చేసే పద్ధతులను నేర్పటం జరుగుతుంది.గౌతమ బుద్ధుడు రాగ ద్వేష సహిత తృష్ణను విపశ్యన ద్వారా సూక్ష్మ స్థాయిలో, అతి సూక్ష్మ సంవేదనల రూపంలో మనకు చూపించి, తృష్ణను జయించే సాధనా పద్ధతులను నేర్పించుతాడు.దుఃఖానికి మూలం అవిద్య. అవిద్య వల్ల రాగ ద్వేషాలు జనిస్తాయి. రాగ ద్వేషాల వల్ల తృష్ణ పుడుతుంది. తృష్ణ మనసుకు అశాంతిని, దుఃఖాన్ని కలిగిస్తుంది.తృష్ణ ను జయించటం ద్వారా దుఃఖాన్ని నిర్మూలించ వచ్చు - దీనికి శ్రద్ధతో కూడిన విపశ్యన సాధన చేయాలి - విపశ్యన శ్రద్ధగా చేయాలంటే బుద్ధుని అష్టాంగ మార్గం అవగాహన చేసుకోవాలి.సకల జనుల శాంతి, సౌఖ్యాల కొరకు పాటు పడటమే బుద్ధుని మార్గం.

( బైరం ప్రసాదరావు ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ )
(నేలకొండపల్లి)

# శంకర్ భవన్, మాణిక్ భవన్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు



నిజామాబాద్ జూలై02:( విజన్ ఆంధ్ర)లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో బుధవారం నిజామాబాదు నగరంలోని,శంకర్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మాణిక్ భవన్ ఉన్నత పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం నాతోనే ప్రారంభమవుతుంది అనే అంశంపై 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన పోటీలో విజేతలైన ఏడుగురికి ప్రథమ,ద్వితీయ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పి.రాఘవేందర్ , కోశాధికారి అంకం రాజేందర్,పూర్వాధ్యక్షులు చింతల గంగాదాన్, మాణిక్ భవన్,శంకర్ భవన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమేష్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# జూలై4న హైదరాబాద్ సమావేశాన్ని విజయవంతం చేయండి

## -టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 02, (విజన్ ఆంధ్ర) ఈనెల 4న హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో జరిగే జైభీం , జైబాపు , జైసంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అడిషనల్ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను అధిష్టానం ముందు ఉంచుతానని తెలిపారు. శుక్రవారం జరిగే కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొంటారని నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ముఖ్యమని అందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు గిమ్మసంతోష్ , పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్,మాజీ కౌన్సిలర్లు సందా నర్సింగ్, జఫార్ అహ్మద్,సుధాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు శాంతన్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, రావుల సోమన్న, మల్లయ్య యాదవ్,రాజేశ్వర్ ,శ్రీలేఖ, లతా, సోనియా మంథని, ప్రభావతి, ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో హస్తం నేత కత్తితో హల్ చల్...

## బహిరంగ ప్రదేశాల్లో మారణయాదాల ప్రదర్శన....

మేడిపల్లి,జూలై2(విజన్ ఆంధ్ర) : జన్మదిన వేడుకల సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ నేత చేసిన ప్రవర్తన సంచలనం సృష్టించింది.వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ భర్త దానగళ్ల యాదగిరి మంగళవారం రోజు తన పుట్టిన రోజు సందర్భంగా తన అనుచరులతో బహిరంగ ప్రదేశంలో మారణాయుదాలను ప్రదర్శిస్తూ చేసిన నృత్యం వివాదస్పదమైంది.ఈ వీడియో సామాజిక మద్యమాలైన వాట్సాప్ గ్రూప్ ల్లో విపరీతంగా వైరల్ కావడంతో అలార్ట్ అయిన పోలీసుల దర్యాప్తు చేపట్టారు.పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారా .....? అధికార పార్టీ నేత కాబట్టి లైట్ గా తీసుకుంటారా వేచి చూడాలి.

# పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి

ఇంటర్మీడియట్లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు.

యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం**





ఆర్మూర్ జూలై 02 (విజన్ ఆంధ్ర ): పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్దీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్తోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు.

కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబూషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థల్లో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్దీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్దిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు.

సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు




అలంపూర్ జులై 02(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయుడు మానవపాడు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బోయ నారాయణ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 25,500 రూపాయల చెక్కును అందించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఆది కార్తీక్ జన్మదినం సందర్భంగా స్లేట్స్ పంపిణీ చేసిన మైలారం రామ్




వేములవాడ జులై 2 (విజన్ ఆంధ్ర) : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తీక్ జన్మదినం సందర్భంగా మారుపాక గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు 30 పలకలు బహూకరించి స్వీట్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము. ఈ సందర్భంగా మైలారం రాము మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తీక్ తండ్రికి తగ్గ తనయుడిగా చేస్తున్న సేవలు మరువలేనివని, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఆది కార్తీక్ రాబోయే రోజుల్లో ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని మైలారం రాము కోరుకున్నారు.

## పాత్రికేయునికి పితృ వియోగం -నివాళులర్పించిన అధికారులు,మండల నాయకులు

కారేపల్లి,జూలై 02(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామ నివాసి, పాత్రికేయులు తేళ్ల శ్రీనివాసరావు,పోలీస్ కానిస్టేబుల్ టీవీ నాగేశ్వరరావు తండ్రి,తేళ్ల వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరమన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,దేవులా నాయక్,అడపాపుల్లారావు,హన్మకొండ రమేష్,అజ్మీర వీరన్న,దమ్మాలపాటీ ప్రసాద్,డేగల ఉపేందర్,మండల





బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులతో పాటు అధికారులు ఎంపీడీవో సురేందర్,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఎంఈఓ జయరాజులు తెల్ల వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి పూల మాలలతో నివాళు లర్పించారు.కుటుంబ సభ్యుల్ని పరామర్శించి,ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి ఎక్సెల్ అసోసియేషన్ ఉపకరణాల అందచేత

రేగొండ జూలై 2 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబడిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి కొన్ని టేబుల్స్, చైర్స్ ,బెంచీలు ,వాటర్ డిస్పెన్సర్ కావాలని మెడికల్ ఆఫీసర్ హిమబిందు రేగొండ ఎక్సెల్ అసోసియేషన్ వారిని కోరడంతో స్పందించిన ఎక్సెల్ అసోసియేషన్ వారు ఇట్టి ఉపకరణాలను ఏర్పాటు చేయగా ఇట్టి ఉపకరణాలను రేగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరి మనోహర్ రెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం మరియు విద్యకు సంబంధించి ఎలాంటి సహాయాలు అయిన చేయడానికి నేను ఎప్పుడూ ముందు ఉంటానని తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండాల శంకర్ మాట్లాడుతూ రేగొండ మండల పరిధిలోని ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి మెడికల్ ఆఫీసర్ అడిగిన ఉపకరణాలను అందించడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ, గతంలో ప్రైమరీ



హెల్త్ సెంటర్ రేగొండకి రెండు లక్షల విలువచేసే ఉపకరణాలను అందించిన విషయం గుర్తు చేశారు.. ఇట్టి కార్యక్రమంలో ఎక్సెల్ అసోసియేషన్ ఫౌండర్ కట్టంగూరి రాజేష్ రెడ్డి , అధ్యక్షుడు గుండాల శంకర్ , మెడికల్ ఆఫీసర్ హిమబిందు , పంచాయతీ కార్యదర్శి తుల్జా రాణి రేగొండ మరియు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

# ఘనంగా గోడం రామారావు 93వ జయంతి వేడుకలు

### ఇచ్చోడలో ఘనంగా నిర్వహించిన జయంతి ఉత్సవం
### ఎంపీ గోడం నాగేశ్ అభిమానుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నివాళులు

ఇచ్చోడ జూలై 02 (విజన్ ఆంధ్ర) : ప్రజా నాయకుడిగా, తెలంగాణ ఉద్యమ శీలిగా చిరస్మరణీయులైన దివంగత మాజీ మంత్రి కీర్తిశేషులు గోడం రామారావు గారి 93వ జయంతిని ఇచ్చోడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేశ్ అభిమానులు స్నేహపూర్వకంగా నిర్వహించారు. స్థానిక అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గోడం రామారావు విగ్రహానికి పుష్పమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను, ప్రజల కోసం నిబద్ధతను నిర్వాహకులు స్మరించుకున్నారు.

ఇంద్రవెల్లి నుంచి బజార్ హత్నూర్ వరకూ జన ప్రవాహం...

గోడం రామారావు జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి అభిమానులు తరలివచ్చారు. ముఖ్యంగా ఇంద్రవెల్లి, తలమడుగు, గుడిహత్నూర్, బోథ్, బజార్ హత్నూర్ లాంటి



మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది రామారావు గారి ప్రజాపాలనపై ఉన్న భక్తి, గౌరవానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోన్ కాంబ్లే కృష్ణ కుమార్, పి. తులసిరామ్, నరాల శ్రీనివాస్, పెందుర్ కేశవ్, సజ్జద్, రామారావు గారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, మండలాల నుండి వచ్చిన అనేక మంది నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల తర్వాత బస్సు పునరుద్ధరణ

యాదాద్రి జూలై 02 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఐదేళ్ల నిరీక్షణ తర్వాత మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి బస్సు సౌకర్యాన్ని అధికారులు పునరుద్ధరించారు కాంగ్రెస్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి విజ్ఞప్తి మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బస్సు సర్వీసును బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వృద్ధులు మహిళలు కూలీలు ఉద్యోగాలు చేసుకునేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించగా అధికారులు వెంటనే స్పందించారని తెలిపారు అనంతరం గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బాబు ఎల్లయ్య సీనియర్ నాయకులు ముద్దసాని రఘుపతి రెడ్డి మొగిలిపాక పాపయ్య మహంకాళి సిద్దయ్యచారి వెలిసోజు




నరేంద్ర చారి షేక్ బాండ్ ముద్దసాని జయసింహారెడ్డి యాస అంజిరెడ్డి షేక్ హుస్సేన్ మొగిలి పాక నరసయ్య పరశురాం దేవయ్య జక్కా నరసింహారెడ్డి జరిగే ముత్యాలు యూత్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు చెన్నారం మహేష్ భజరంగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలోని విశ్వభారత్ హై స్కూల్ లో ఘనంగా మెహందీ వేడుకలు

వేములవాడ జులై 2 (విజన్ ఆంధ్ర) వేములవాడ పట్టణంలోని విశ్వ భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహేంది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ డిజైన్లలో మెహందీ పెట్టుకొని పెట్టుకొని ప్రదర్శించారు. మెహందీ పెట్టుకున్న విద్యార్థుల పిల్లల చేతులు ఎర్రబడి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వ భారత్ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ రామచందర్ రావు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పండుగలో మెహందీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. మెహందీ లేకుండా మన భారత దేశంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరని గుర్తు చేశారు. మన భారత దేశ ఆచారాలపై ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో విద్యాసంస్థల్లో విద్యార్థులచే వివిధ డిజైన్లు పెట్టుకున్న మెహందీ మన సంస్కృతి సాంప్రదాయాలకు గుర్తు చేసే వేడుకలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కుల వృత్తుల పునర్జీవానికి ఆర్థిక కార్పొరేషన్లతో ప్రభుత్వం చేయూతనివ్వాలి



వేములవాడ జూలై 2 (విజన్ ఆంధ్ర) : అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల కుల చేతివృత్తులు రోజు రోజుకీ కనుమరుగవుతున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఆ వృత్తుల పునరుజ్జీవనానికి చేయూత అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ కోరారు. పారిశ్రామిక వేత్తలు, ధనిక వర్గాలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, ఆధునిక మిషనరీల ద్వారా వస్తువులను ఉత్పత్తి చేసి, షోరూమ్‌ల ద్వారా వాటిని విక్రయిస్తున్న నేపథ్యంలో, సామాన్య బడుగు వర్గాలకు చెందిన కులవృత్తులు గట్టిగా పోటీపడలేక కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

-ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వలసలు:

కులవృత్తులు సాగక, ఉపాధి లేక నిరాశచెందిన యువత గల్ఫ్ దేశాలకు వలస వెళ్తుండగా, అక్కడ వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, ఏజెంట్ల మోసాలతో తిరిగి స్వగ్రామాలకు చేరిన తర్వాత అప్పుల భారంతో నలుగుతున్నారని వివరించారు. ఈ పరిస్థితిని తప్పించాలంటే కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

లికార్పొరేషన్ల ఏర్పాటు, నిధుల కేటాయింపు అవసరం:లి

ప్రతీ కులానికి ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, పాలక మండలులను నియమించి, తగిన నిధులను కేటాయించాలని నరేందర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గతంలో ఏర్పాటు చేసిన ఫెడరేషన్లను ఆర్థిక కార్పొరేషన్లుగా మార్చాలని, బడుగు వర్గాల యువతకు రూ.10 లక్షల వరకూ పూచీకత్తు లేకుండా, వడ్డీ లేని రుణాలను అందించాలన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి:

రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇంటర్వ్యూలు జరిపి లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రభుత్వం, వెంటనే వారికి రుణాలు మంజూరు చేసి, రాబోయే రోజుల్లో ఆ రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని ఆయన కోరారు. గతంలో కార్పొరేషన్ల ద్వారా బడుగు వర్గాలకు రూ.10 లక్షల వరకూ సబ్సిడీ రుణాలు అందించిన అనుభవాన్ని గుర్తు చేస్తూ, ఇటువంటి చర్యల ద్వారానే కులవృత్తులు బతికే అవకాశం ఉందని నరేందర్ పేర్కొన్నారు.

## కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



వేములవాడ జూలై 2 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన కల్లూరి రత్నమ్మ, గుమ్మడి అనసూర్యమ్మ, ఏదుల పరమేశం పలు కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి వెంట మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, భాస్కర్ రావు, సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, గుడిసె దేవరాజు, శీలం విజయ్ యాదవ్, వెంకటేష్, పర్వేజ్, తిరుపతి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు

## నూతన అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం

### - ధీమా వ్యక్తం చేసిన భాజాపనేత డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



చేవెళ్ల,జూలై 02 (విజన్ ఆంధ్ర): బిజెపి అగ్రశ్రేణి నాయకత్వం తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవంగా నియమించడం పట్ల చేవెళ్ల భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన చేవెళ్ళ లో విలేకరులతో మాట్లాడుతూ... ఏబీవీపీ నాయకుడిగా ప్రముఖ న్యాయవాదిగా, ఎన్నో సేవలు అందించారని తెలిపారు. రామచందర్ రావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామ్ చందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో బిజెపి మరింత బలపడుతుందని రాబోయే ఎన్నికలలో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని విశ్వాసం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని వైభవ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సోకు లేస్తున్న సోన్న బ్రిడ్జి, గంతు లేస్తున్న కొత్త బ్రిడ్జి




బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జులై 02 :- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని ఆదిలాబాద్ కు సరిహద్దుగ మధ్యలో "గోదావరి నది" ఆవలి ఒడ్డున సోన్ మండల కేంద్ర ఉంది. దేశ స్వతంత్రానికి ముందు 1930 ఇందూరు (నిజామాబాదు) ఎగువన ఎదులాపురం (అదిలాబాద్) వరకు ఈ ప్రాంతం నిజాం సర్దార్ ఆధీనంలో ఉండేది.నిజాం సర్కార్ 7వ నిజం హయంలో గోదారి నదిపై " సోన్ బ్రిడ్జి " పేరుతో ఆనాటి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షనలో అత్యంత పటిష్టంగా " సోన్ బ్రిడ్జి " నిర్మించారు ఈ బ్రిడ్జికి పూర్వము డ%శీ%గు చున్నం తైయరిలో నాటి కోడి కోడిగుడ్లు తోపాటు సున్నం గానుగల్లో వేసి పటిష్టమైన దున్న పోతులతో గోలాకారంలో త్రిప్పుగ ఓ విధమైన జిగురు తైయారు అయినా పిదప దాంతోనే " సోన్ బ్రిడ్జి " నిర్మాణం పూర్తి చేశారు. పైగా నిర్మాణంలో పటిష్టమైన ఇనుము ఉక్కును వాడారు ప్రస్తుతము ఈ బ్రిడ్జి చెక్కు చెదారకుండా సోకులేసు కుంటుందని అనడానికి ఆశ్చర్యం లేదు ఎందుకంటే (95) వందల సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి చెక్కుచెదరకుండా ఉంది.ఇది ఇలా ఉండగా నేటి ఇంజనీర్ల అలసత్వం - రాజా క్రీయా నాయకుల స్వార్థం తో నిజా%శీ% హయాంలో నిర్మించిన " సోన్ బ్రిడ్జి " పై మొక్కల చెట్లు పెరిగి పోవడం పగుళ్ళు వచ్చిన బ్రిడ్జి మాత్రం పటిష్టం గానే ఉంది. ఇంజనీరింగ్ అధికారులు గాని నేటి రాజకీయ నాయకులు గాని పట్టించుకోని " సోన్ బ్రిడ్జి " పై మొలుస్తున్న చెట్లను తొలగిస్తే బాగుండేదని జతీయ మానవ హక్కుల కౌన్సిల్ సామజిక సా%శీ%కృతిక విభాగం, అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునై టెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రటరీ జనరల్ బి.ఆర్. నర్సింగ్ రావు, అభిప్రాయ పడ్డారు.

గంతు లేస్తున్న కొత్త బ్రిడ్జి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో ఎంతో పటిష్టం ఉన్న " సోన్ బ్రిడ్జి " కాదని కొట్లాది రూపాయలతో నూతనంగా కొత్త బ్రిడ్జి ని నేటి సిమెంట్ పాటు కాంక్రీట్ తో నిర్మించారు నూతనంగా నిర్మించిన బ్రిడ్జి పై నుండి ఒక భారీ వాహనం వెళితే ఈ బిజీ "ఉయ్యాలలాగ " ఊగు తుంది. అదే పాత బ్రిడ్జి పై నుండి ఏ వాహనం వెళ్లిన ఎలాంటి "వైబ్రేషన్ " లేకుండా వాహనాలు వెళుతూ ఉంటాయి.ఇదిలా ఉండగా పూర్వం నిజాం సర్కార్ హయాంలో నిర్మించిన సోని బ్రిడ్జి పై పిచ్చి మొక్కలు మహావృక్షాలు పెరిగిపోవడంతో స్వల్పంగా పగుళ్ల వస్తున్నాయి పాత " సోన్ బ్రిడ్జి " ని ఇలాగే వదిలివేస్తే మరో 25 ఏళ్లలో " సోన్ బ్రిడ్జి "కను మరగైయ్యే ప్రమాదంలో ఉంది.అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో నిర్మించిన నూతన బ్రిడ్జి ఎప్పుడు కులు తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు ఏది ఏమైనా "సోకు లేస్తున్న సోన్న బ్రిడ్జి,గంతు లేస్తున్న కొత్త బ్రిడ్జి అని స్థానికులు నేటి పాలకుల పద్ధతిని చూసి నవ్వు కుంటున్నారు. రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు నిద్ర మత్తు నుండీ మేల్కొని " సోన్ బ్రిడ్జి " పై మొలుస్తున్న చెట్లను తొలగింప జేసీ మరమ్మతులు చేయాలని జతీయ మానవ హక్కుల కౌన్సిల్ సామజిక సా%శీ%కృతిక విభాగం, అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునై టెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రటరీ జనరల్ బి.ఆర్. నర్సింగ్ రావు అధికారుల్ని పాలకులకు విజ్ఞప్తి చేశారు.

ఆపరేషన్ "పోలో" నిజాం సర్కార్ పై సైనిక చర్య.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ రాష్ట్రాన్ని పాకిస్తాన్ లో కలపాలనుకున్న నిజాం మెడలు వంచి భారత్ లో కలిపేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు చెందు తుంది.నిజాం సర్కార్ పై సైనిక చర్య 1948 సెప్టెంబర్ 13 (సోమవారం)భారత సేనలు ఎనిమిది ప్రాంతాల్లో మొదటిగా షోలాపూర్, బెజవాడల నుంచే అదేరోజు ఉస్మానాబాద్ జిల్లాకి చెందిన తుల్జాపూర్, పర్బణీ జిల్లాకి చెందిన మానిక్ గఢ్, కనౌడ్‌గావ్, బెజవాడ వైపున్న బోనకల్లు భారత సేనల వశమయ్యాయి మొదటిరోజు యుద్ధంలో 632 మంది నిజాం సైనికులు వధించబడ్డారు. సెప్టెంబర్ 14 నాడు దౌలతాబాద్, జాల్నా,ఔరంగాబాద్,షోలాపూర్, ఉస్మానాబాద్, నిర్మల్,సూర్యాపేట వశం కాబడ్డాయి. సెప్టెంబర్ 15 రోజు మూడోరోజున తెల్లవారుజామున 4 గంటలకి మురాద్‌లోని నిజాం సైన్యం లాతూర్ వైపు వెళ్తుండగా వాయువ్యంలో ఔరంగాబాద్, షోలాపూర్, హైదరాబాద్ లైన్‌లోని హుమ్నాబాద్ వశం కాబడ్డాయి. వరంగల్ జిల్లాలో అర్ధరాత్రిగంగా ఉన్న ఖమ్మం సైతం భారత సేనల ఆధీనమైంది. సెప్టెంబర్ 16నాడు నాల్గవ రోజు జహీరాబాద్ టౌన్‌ను వశం చేసుకుంది.సెప్టెంబర్ 17న ఐదవరోజు పఠాన్ చెరువు, గచ్చిబౌలి,లింగంపల్లి మల్కాపూర్,వరకు భారత సేనలు చేరుకోగానే, సాయంత్రం 5 గంటలకు నిజాం యుద్ధ విరమణని ప్రకటించాడు.మొత్తం అంతా కలిపి 108 గంటల్లోనే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ వశమైంది.సెప్టెంబర్ 18నాడు సాయంత్రం 4 గంటలకు ప్రజలంతా హారతు పట్టి విజయతిలకాలు దిద్దుతూ స్వాగతిస్తుండగా భారతసేనలు సికింద్రాబాద్‌లోకి అడుగుపెట్టాయి.దీనికి ముఖ్య కారణం నిజా%శీ% కాలంలో హిందూ స్త్రీలని బట్టల్ లేకుండా బ్రతుకమ్మ ఆడించి ఆడ బిడ్డల రొమ్ముల్ని కోయించిన పరమ దుర్మార్గుడు డైన ఖాసీం రజ్వీ అతడి అనుచరులూ మద్దతుదారులూ పాకిస్థాన్ పారిపోయారు.ఇలా నిజాం రాజ్యం విముక్తమయింది. మేజర్ జనరల్ చౌధరి ఎదుట నిజాం సైన్యాధ్యక్షుడు అహ్మద్ అల్ ఎడ్రూస్, నిజాం యువరాజు ఆజంజా అసఫియా పతాకాన్ని దింపి లాంఛనంగా లొంగిపోయి శరణు వేడారు.ఇక్కడితో పోలీసుచర్య పూర్తయింది.

'ఉక్కు మనిషి' సర్దార్ పటేల్ మార్గదర్శనంతో , లెఫ్టినెంట్ మేజర్ జనరల్ మహరాజ్ రాజేంద్రసింగ్ నిర్దేశకత్వంలో మేజర్ జనరల్ జె.ఎన్. చౌదరి నాయకత్వాన జరిగింది ఈ 'పోలీసు చెర్యజరిగింది.

# కేజీబీవీ పాఠశాలలో మండల విద్యాధికారి ఆకస్మాత్తుగా తనిఖీ....




**పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి....**

**విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి....**

**మండల విద్యాధికారి రాము.**

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,జూలై02(విజన్ ఆంధ్ర) : నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలను పెద్దవూర మండల విద్యాధికారి తరి.రాము బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని, బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారన్నారు. బోధనా పరికరాలను బోధనలో ఉపయోగించడం వల్ల విద్యార్థి తాను చదువుకున్న దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలలోని విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ బోధన వల్ల విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు విద్యార్థులు నేర్చుకుంటారని,దృశ్యశ్రవణ పద్ధతిలో ఉపాధ్యాయులకు సులువుగా బోధించే వీలు కలుగుతుందన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించి వైద్య సేవలు అందజేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం వంట రూం లలో ఉన్న నిల్వవస్తువులను కూరగాయలను,రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ జ్యోష్న సి ఆర్ పి వెంకటయ్య,టీచర్లు,వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని 72 గంటల బంద్

**- మొదటి రోజు బందు సక్సెస్**

**- పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు సురేష్**

జహీరాబాద్ జులై 02 (విజనఆంధ్ర) : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు సంఘం ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని 72 గంటల బందును నిర్వహించడం జరిగింది బందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రైవేటు డిగ్రీ కళాశాలను బందు నిర్వహించి అనంతరం పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రజాప్రతినిధులకు ప్రతినెల లక్షల్లో జీతాలను ఇస్తుంది. తమ పార్టీ నాయకుల విగ్రహాలను నెలకొల్పడానికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తుంది. ప్రపంచ అందాల పోటీలకు దాదాపు 200 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీళ్లలాగా ఖర్చు చేసింది. తమ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లకు, కాంట్రాక్టర్లుగా ఉండి ఎమ్మెల్యేగా మంత్రులుగా ఉన్న వాళ్ళ బిల్లులు కోట్ల రూపాయలు ఉన్న వెంటనే విడుదల చేస్తుంది. కానీ ఇదే పథకాన్ని ఆసరా చేసుకుని చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల ఫీజులు మాత్రం విడుదల చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైంది.

ఉన్నత విద్యకు దూరమైతున్న పేద విద్యార్థులు

తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాక, స్కాలర్షిప్లు లేక, విద్యార్థులు స్వయంగా చెల్లించే స్థోమత లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయస్థాయిలో యూజీ, పీజీ చదవడానికి అన్ని సెంట్రల్ యూనివర్సిటీలలో ఎంట్రన్స్ టెస్ట్ కౌన్సిలింగ్లు జరుగుతున్నాయి. అనేకమంది పేద విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీలలో చదువుకోవడానికి ర్యాంకులు సంపాదించి సర్టిఫికెట్స్ చేతుల్లో లేక సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. మన రాష్ట్రంలో కూడా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుకోవడానికి సిపిజిఈటి, పీజీ ఈసెట్, లా సెట్, బిఈడి ఎంట్రెన్స్ నోటిఫికేషన్ విడుదలై పరీక్షలు జరుగుతున్నాయి. ఫైనల్ ఇయర్ పాసై ఉన్నత విద్య చదువుకోవాలంటే రియంబర్స్మెంట్ రాక ప్రవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక వారు కూడా చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. డివిజన్ నాయకులు ఇస్మాయిల్. ఆకాష్. ఏలియా. మహేష్. మహమ్మద్ నవాబ్ అలీ మహేశ్వరి. సంధ్య . సరిత.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హబీద్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ గా బీఆర్ఎస్ కార్యకర్తల చేరిక....

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...





ఎడపల్లి,జులై 2:(విజన్ ఆంధ్ర) బోధన్ పట్టణ బిఆర్ఎస్ నాయకుడు,న్యాయవా ది,మాజీ కౌన్సిలర్ హబీద్ అలీ ఆధ్వర్యంలో భారీ గా బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సరా యు కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో బోధన్ బిఆర్ఎస్ నాయకుడు,న్యాయవాది,మా జీ కౌన్సిలర్ హబీద్ అలీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు హబీద్ కు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అలాగే ఆయన అనుచరులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి సాదారంగా స్వాగతం పలికారు. సుమారు 120 మంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరినట్లు హబీద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృ ద్ధి పనులకు ఆకర్షితులై పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త,మరియు కాంగ్రెస్ లో ఉన్న కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, సర్పంచ్,ఎంపిటిసి,జడ్పిటిసి,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీకి విధేయులుగా పనిచేయాలని నూతన సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రా మ్మోహన్,బోధన్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల9నజరిగేసార్వత్రికసమ్మెనుజయప్రదం చెయ్యండి

**ప్రజాసమస్యలపరిష్కారంలో విఫలమైనకేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు**

**సిపిఐ(ఎం)పాలేరునియోజకవర్గ ఇంచార్జ్**

**బండిరమేష్ పిలుపు**



నేలకొండపల్లి జూలై2 విజన్ ఆంధ్ర ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు, 500కు పైగా రైతు సంఘాలు, వ్యవసాయ కూలి సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. అందులో భాగంగా దశాబ్దాల కాలం పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను, హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల గా మార్చి కార్మికుల జీవితాలను భవిష్యత్తును నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడంతో పాటు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటల వరకు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. రాబోయే రోజులలో నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రభావంతో కార్మికులు, కూలీలు, రైతులు, అన్ని వర్గాల ప్రజానీకం జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు తొమ్మిదిన చేపట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజానీకం కదం తొక్కాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు రంగ సంస్థలు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాలను బంద్ చేసి సమ్మెను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ఆరు గ్యారెంటీల అమలుపట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని వ్యవసాయ కూలీల పని భద్రత కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులను 250 వేల కోట్లు కేటాయించాలని, పంటలకు గిట్టుబాటుధర చట్టం చేయాలని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు నరసయ్య, బొడ్డ మధు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, దుగ్గి నరసింహారావు, తిరపారావు తదితరులు పాల్గొన్నారు.